Anarogya Samharamu

[A HEALTH DRAMA.]

BY

Polaki. Srinivasa Rao.

TEACHER. BOARD. ELEMENTARY SCHCOL.

First Edition
1000 Copies.

VIZIA BHAVANI PRESS,
CHICACOLE.

1929

All Rights, Reserved

ప్రార్థనాదికములు.

సీ॥ శ్రీసమన్వితసుప్రసిద్ధసామ్యవంశ ♦ యం[illegible]దే
యానఘమూర్తి ।మించుధర్మమునిల్పనెంచి [illegible] ♦
దనరారుచుండు నేధన్యమూర్తి ।విద్యాభివృద్ధి [illegible]
బుగజేసి ♦ విఖ్యాతిగాంచె నేవినయమూర్తి ।రావుసాహే
బను రాజితబిరుదుచే ♦ నలరారుచుండు నేయతులమూర్తి

గీ॥ ఒసగ "చినకోలుతాలూక ♦ బోర్డుసంఘ,,
సందుయాధ్యక్షుడై వెలు ♦ గొందునెవఁడో
నట్టిబుణ్యాత్ముగుణతేజుఁ ♦ డనఘచరితు
నాదినారాయణునకునే ♦ నతులొసర్తు.

సీ॥ ఆశ్రితజనౌఘములనాదరించుటయందు ♦ భువిజనించినకల్ప
భూజమనఁగ ।అనదలరక్షింపనావిర్భవించిన ♦ మూర్తసధ
ర్మతనూజుడనఁగ ।ఆంధ్రభాషనుగనునభివృద్ధిజేయఁమ
రలనిల్చినకృష్ణరాయలనఁగ ।సంఘదురాచారసముదా
యమును బాప ♦ దిరుగబుట్టిన బుద్ధదేవుడనఁగ ।

గీ॥ వెలయుహనుమంత వంశాబ్ధి ♦ వినుతశాలి,
లలితనయజాలి, శుభయశ ♦ శ్శాలిహేళి,
సూర్యనారాయణగుణపాలిఁ . ♦ సూనృతాళి,
కధికనుతిజేతు నానంద ♦ కడలిదేలి.

ఇట్లు
గ్రంథకర్త

OPINIONS.

మ॥రా॥ శ్రీ పోలాకి శ్రీనివాసరావుగారు రచించిన “అనారోగ్య సంహారిణి” యను నాటకమును సాంతముగా జదివినాడను. శైలి ద్రాక్షాపాకమున నున్నది. ఇదియే యుతనికి పరిశ్రమపడ్డ యత్నమై యున్నది. ఇంకను యిట్టి లోకోపకార చరిత్రలు మరికొన్నిటిని వ్రాసి యశంబు గాంచవలెనని ప్రోత్సహించుచున్నాడను.

ఇట్లు

తేది 16_2—1928, బుధవిధేయుఁడు

తిలారు. (S D) జోశ్యుల కాంభుక్త.

Extremely glad to go through this book. This book is composed satisfactorly. I hope this healh drama is more useful to the scholars that are studing in Elementary Schools.

Author of this book has taken much trouble to compose this in an easy style that can be understood even by scholars of IVth, & Vth, standards. Iam of opinion that this book will be more useful if this is distributed to all of the Elementary school teachers.

(Sd) B. Jeavarathnam Naidu.

Kommanapalli } Member Taluk Board chicacole
Dt 9-8-1928. } District Board Ganjam.

FORE WORD.

This pamphlet was read over to me by Health Inspector Mr, P. Delhirao and I am very much pleased to observe that it is nicely written. I hope it will find a ready circulation among school children for whom it is mainly intended and will serve to inculcate in them sound public health ideas.

Dt, 29—9—1928
Camp Chicacole

(Sd) **U C. Padhi.**
District Health Officer,
Ganjam.

PREFACE.

My thanks are due to the author Mr. P. Srinivasarao a trained teacher and native to Booravilli for the interest and trouble taken for the production of this valuable Health Drama. He is known to me for the last two years and the present book is out come of several discourses we had during our interviews.

This is written to meet the requirements of the school children as it is the proper time for the instruction in the elements of Hygiene as 'the child is the father of the man, and as bad physical development and insanitary habits acquired in child-hood are handi-caps which will tell throughout life

Dt 1-9-1928, Chicacole. (Sd) **P. Delhirao.**
Health Inspector,
Chicacole Range.

పీఠిక

నే నీపుస్తకమును రచించుటలో ప్రోత్సాహమును గలిగించి, కొన్ని యారోగ్య విషయములను దెలిపి; ఉపోద్ఘాతమును, వ్రాసి సహాయ మొనరించిన మ॥ రా॥ రా॥ సి. ఫణిరావు గారికి కృతజ్ఞతాభి వందనములర్పించుచున్నాడను.

ఈ ,,ఆహారోగ్యసంహార.. మను యారోగ్యనాటకమునందు హాస్యరసమైన భాషను వినియోగించక సాధ్యమైనంతవరకు జాల తేలిక మాటలలో శ్రీ) ఆరోగ్యబుక్కు కమిటీవారిచే నంగీకరింపజేయుటకుగాను వ్రాసియుంటిని. నాటకపరాశిలసభాలని పాఠశాలలందలి యుపాధ్యాయులు పంచమాంగమునందలి యారోగ్యవిషయములు నోట్సుగా నాటకరూపముగా వ్రాసియుంటిని. ఇంకనీపుస్తకమందు చేర్పవలసిన విషయములను బొరపాటులను చదువరులు దెలియజేసినయెడల రెండవకూర్పునందు సవరించుకొందును.

ఈపుస్తకము ప్రచురించుటలో కొల్లాం శ్రీవల్లభనారాయణ నాటకసమాజమువారును, అంబళ్లవలస ఆనంద నాటక సమితివారును, జేసినధన సహాయమునకు గృతజ్ఞుండను.

15-12-1928
బూరవెల్లి

ఇట్లు
పోలాకి శ్రీనివాసరావు.
గ్రంథకర్త.

V

పాత్రములు.

పాత్రలవివరం	దుస్తులనిర్మాణము
సూత్రధారి	సాధారణము
రామావధాని	బ్రాహ్మణ దుస్తు

ఆరోగ్యబృందము.

ఆరోగ్య దేవత	తెల్లనివి-చారోళ్ళును, కిరీటము, ఉండవలెను.
ఆరోగ్యవర్మ	తెల్లనివి. పురుషదుస్తు, పాగా
జ్వరాంకుశుడు 1 మూషికరాజు 2 క్షయాంతకుడు 3 స్ఫోటకాంతకుడు 4 కలరాంతకుడు 5	వీరు 5 గురు ప్రధానులు తెల్లని పురుషదుస్తులను ధరించి పాగాలుంచుకొనవలెను. వీరిలో 1వ ప్రధానుడు పసపురంగు దుస్తు ధరించవలెను.
వేగులవాడు	తెల్లనిసేవకదుస్తులు.

రోగబృందము

మృత్యుదేవత	నల్లనివి, చారోళ్ళును, కిరీటము
మశూచిక విశూచిక	రంగులవి, చారోళ్ళును, కిరీటములుంచవలెను
సేవకుడు	నల్లనిసేవకదుస్తులు

అనారోగ్య సంహారము.

[నాంది.]

ఉ॥ భారతివాక్కునన్, విమల♦భామినిగాత్రమునన్, గృహంబునన్
శ్రీరమణీలలామయు వ♦సించికృపారసదృష్టితో మిమున్
జేరిచి, ప్రేయసీ సుతసు♦హృత్పరివారయుతంబుగా ధరన్
ధీరత సౌఖ్యమిచ్చుచు తు♦దిన్ సుమనఃపదమిచ్చిబ్రోచు తన్

[సూత్రధారి ప్రవేశించి]

అనారోగ్యసంహార నాటకమును ప్రదర్శించెదమని కాబోలు! నిండు వెన్నెలగల పున్నమ రేయివలెనీసభాస్థలి ప్రకాశింపుచుండెను మరియు—

గీ॥ ఇహపరంబులు గెలువఁస♦ర్వేశుదలువఁ
సకలసుఖములు బడయఁగ♦సాధనంబు
నైనయారోగ్య వేదమం♦త్రంబువినఁగ
వేచియుంటిరియీ మహా♦మేధ వరులు

అయినప్పటికి— యీకలికాల ప్రజలకు రమ్యసంబంధము లేప్రధాన సంజీవిద్యైప్రకాశింపుచున్నందున— "ఎవరు యీనాటకమునురచించినారో? పద్యములు పాటలు రసవంతముగనున్నవో లేవో-" యను పెక్కాలోచనములు కొందఱకుండవచ్చును. వారికొఱంత దీర్చియే నా కార్యమునకుబోయెదను.

సీ॥ సంగీతసాహిత్య♦శాస్త్రవిదుండౌట
బహుమానముల్ సభల♦బడయుచుండె
చాలనాటకసంఘ♦ములప్రధానుండని
తరచుగాపత్రికల్ ♦యాడుచుచుండె
దైవభక్తుండని♦తార్కాణముగపత్రి
కల్పములింటింట♦చెల్పుచుండె
సన్మార్గసభలను♦శ్రద్ధతో నెఱపుచు
కలుషముల్ద్రోలగింప♦దలచుచుండె

గీ॥ నట్టిప్రౌఢుండు యారోగ్య♦నాటకంబు
రచనమునుజేసెనిమ్మనో♦రాజితముగ
తెలిసికొనలేరె హోలాకి♦దీపకుండు
శ్రీనివాసుండు సద్గుణ♦శేఖరుండు.

[నిష్క్రమించును]

ఇది ప్రస్తావన

మొదటిరంగము.

మశూచిక—([ప్రవేసించి](పాట1) ఆహా! కాలమెంతలో మారినది. మానవసముదాయము నన్ను జేరనీయక. యాహారమునకు గూడ చోటునీయక యిక్కట్లులకు త్రోవజూపుచుండెను.

గీ॥ బలసియుండినవారల ♦ బట్టిచెరుప
మత్స్యపగడంబులనుబోలి ♦ ముదముగాను
నఖములాదిగశిఖముల ♦ నల్లుకొనుచు
వలయునాహారమునుజెంది ♦ వరలుచుంటి

కాని— యింతటిమహర్దశగూడ హీనదశకు వచ్చినది.

గీ॥ పేరుదెలిసినమాత్రాన ♦ భీరులగుచు
జేరియున్నట్టిచోటికి ♦ జేరలేక
నడలుచుండెడిమానవుల్ ♦ నన్నుదరిని
జేరనీయకబాధల ♦ జేర్చిరకట

ఇంకేమున్నది. కడుపుగాల్చుకొని కలవరపడవలసినదే! అదిగో! విశూచికూడనిటే వచ్చుచున్నది. ఆమెతో నీవిషయమునుగూర్చి చర్చించి యావలపోయెదను.

విశూచి— [ప్రవేసించి] అక్కా! దీనవదనవై నేమియాలోచించు చుంటివి?

సీ॥ మహితమానవజన్మ ♦ మవతరించినచోట
యవతారమెత్తిన ♦ యధికురాల!
దేహమెల్లనువజ్ర ♦ దీప్తమైవెలిగెడు
పుండ్లచేయిండ్లలో ♦ మండుదాన!

యంగవిన్యాసంబు ♦ సతిసురూపంబును
గలిగించి ప్రాణముల్ గాచుదాన!
సకల సామ్రాజ్యంపు ♦ సభలలో బాగసఁగ
నెగడుచుండెదు మహా ♦ నేర్పురాల!

గీ॥ కినుక జెందఁగనేలనే? ♦ విసఁగమిగుల
యాతురముగల్గుచుండెను ♦ వెతనుమాని
దెలుపవే నీమనంబున ♦ గలఁచుచున్న
కారణంబేదియో వేగ ♦ కాంతయిపుడు॥

మశూచి— సోదరీ! శిశువులు సయితము మాత్రు గర్భమును వీడి భూస్థలిని జనించినతోడనే, టీకాలువేయించుకొని నన్ను దరిజేరనీయకున్నారు. అందుచేనాహారములేక గుందుచుంటిని. ఇదంతయు ఆరోగ్యదేవత పరిపాలనవలన గలుగుచున్నదని తెలియవచ్చినది. ఆమెను దోషుగా ఆంగ్లప్రభుత్వమువారు బోవుచుండిరట. (పాట2-3)

విశూచి— అక్కా! యిప్పుడేపోయి మనసోదరీమణులగు క్షయాంగన, జ్వరాంగన, బొబ్బజాడ్యాంగనలతో గలసి ముఖ్యురాలగు మృత్యుదేవికత్యంతోపకారమును జేసి సుఖింతము పిమ్మట ఆరోగ్యదేవత పరిపాలన మెట్లుండునో చూచెదవుగాక— ఇంతమాత్రమున జింతించుచుంటివా! మన పేరు జెప్పిన గడగడ వణకకుందురా! రమ్మి పోవుదము.

నిష్క్రమింతురు.

ద్వితీయరంగము.

[ఆరోగ్యదేవత సింహాసనముపై నధిష్ఠించి యుండ ప్రధానులగు, 1, జ్వరాంకుశుఁడు, 2, మూషికరాజు, 3, క్షయాంతకుఁడు, 4, స్ఫోటకాంతకుఁడు, 5, కలరాంతకుఁడు, యిరుప్రక్కల కొలువుదీర్చి యుందురు.]

ఆ॥దే॥ (పాట 4) ప్రధానులారా! మీమీపనులయందు ప్రమత్తత వహింపక, ఆరోగ్యస్థాపనజేసి, సాఫల్యమునుఁజెందుచుంటిరా!

సీ॥ మూషికరాజనీ • భాసురగుణముచే
ప్లేగును జగద్బాహ్యు • పెరుగుచుండె?
స్ఫోటకాంతకనీదు • మేటిప్రభావంబు
చేతమాశూచిని • జెంపుచుండె?
కలరాంతకుఁడనీవు • కలరానుబరిమార్చి
జయపతాకముబూని • సాగుచుండె?
ఘనజ్వరాంకుశనీవు • గడతేర్చుచుంటివే?
విషమజ్వరాములు • వీమసటుల
గీ॥ ఓక్షయాంతక! క్షయలను • నొంచుచుండె?
పరగఁ బరిహారములతోడ • దిరుగువారె?
యెల్లమొఁకలనుసేమమే? • మెట్టికష్ట
జాలములులేక భూమిపై • జయమె? జయమె?

1 ప్రధానుడు— దేవీ! నీరాజ్యంబున నట్టిలోపంబును గలుగనీ యకజూచుచుంటిమి.

2 ప్రధానుడు— ఇంక పాలవారి సౌకర్యములిప్పుడిప్పుడు వృద్ధిగాంచుచున్నవని నొక్కి వక్కాణించగలము.

ఆ॥దే — ఆరోగ్యవర్మ ప్రతిగ్రామమునకు బోయి-శుచిత్వమును గలిగించుచుండెనా!

3 ప్రధానుడు— భవదాజ్ఞలను శిరసావహించి నెరవేర్చుచుండెను.

వేగులవాడు— (ప్రవేసించి) ఆరోగ్య దేవతకును తత్ప్రధానులకును వేగులవాడిదే జోహారు.(కేలుమోడ్చును).

ఆ॥దే+ప్రధానులు— జయమగుగాక! జయమగుగాక!

ఆ॥దే— ఓరీ! సమాచారములేమి?

వేగు—అమ్మా! భూలోకమందు- అనారోగ్యపురముగలదు.

ఆ॥దే— ఏమీ! అనారోగ్యపురమా?

ప్రధానులు— అనారోగ్యపురమా? — [అని యొకరినొకరు జూచుచుందురు]

ఆ॥దే — అయిన-

వే గు— మశూచి, విశూచి, మహమ్మారి, క్షయాంగన, జ్వరాంగన,- వీరలందరును మృత్యుదేవతతో గలిసి-వారికి దగునాహారంబులులేక నాపురమును దూనుమాడ కకుగట్టియున్నారు.

సీ॥ మరిడి మరిడి యంచు • మొఱబెట్టువారును
జ్వరమువచ్చెననుచు • నఱచువారు
మహామారియరుదెంచె • మనుగడయంతమౌ
ననుచుగోలిడువారు • నడలువారు
క్షయరోగమరుదెంచి • భయముజెందింపంగ
పారుగూరులరుగగా • జరుగువారు
పెద్దమ్మయరుదెంచి • పీనుంగుకుప్పలం
గాకిమూకకు పంచి • గఱపుచుండ

ఆ॥ దే— ఎంతదారుణము—

వే గు— గీ॥ తల్లి పిల్లల నెడబాసి • తరలువారు
వల్లకాటికి మ్రొక్కులు • జల్లువారు
చాల జింతమునింగియు • గలంగువారు
చెప్పనలవియెనాపురి • చేటుజెందె.

ఆ॥ దే + ప్రధా— అయ్యో! ఎంతఘోర మెంతఘోరము.

ఆ ॥ దే—ప్రధానులారా! దురంతచింతను జెందుచున్న ఆనా
రోగ్యపురమును బాగుపరుప మనశత్రువులగు రోగ
బృందములహతమార్పవలెను.

5 ప్రధా [కలరాంతకుడు]—కం॥ నీచంబౌ కలరాంగన
పీచంబణగించివరుల • భీతినిమాన్పన్
వేచని విజయము గాంతును
యోచనసేయంగనేల • నోఘనసాధ్వీ!

1 ప్రధా— గీ॥ జ్వరముగర్వంబునునుమాడ • త్వరగ నేగి
(జ్వరాంకుశుడు) నాదుదోర్బలశక్తి చే • నణచి, దోమ
దండులనుపారదోలియు • నిండు ప్రేమ
వచ్చినీమ్రోలనిల చెద • వగవకమ్మ.

3 ప్రధా— కం॥ దయ దాక్షిణ్యములేకను
(క్షయాంతకుడు) భయమునుగలిగింప వేగ • భటజనములతో
క్షయము నెదుర్కొనబోదును
జయమూరెదనీమకీర్తి • నలుగడ వెలుగన్॥

2 ప్రధా— గీ॥ బొబ్బజాడ్యంబు భీతిచే • బోరు పెట్ట
(మూషికరాజు) ముఖ్యమౌమూషికములను • ముట్టడించి
ధ్వంసమును జేతుసీగల • దండు, పిదప
నన్నమూషికరాజని • యనుముతల్లి

4 ప్రధా— కం॥ మండించెద మాశూచిని
(స్ఫోటకాంతకుడు) ఖండించెదనా మెరూపు • కనబడకుండన్
నిండించెదనారోగ్యము
దండిగటీకాలువేసి • తల్లీవత్తున్॥

5 ప్రధా— అమ్మా! అధైర్యమును చెందవలదు. మేముతగుసన్నాహములతో బోయి, అనారోగ్యపురమును ముట్టడించి, రోగస్థాపకులను జయించి-జయపతాకములను ధరించి వచ్చెదము. సెలవిమ్మా. (పాటన్)

ఆ॥ దే—ప్రధానులారా! శీఘ్రమే జయలక్ష్మి వరించుగాక! మీరిక పొండు. (నిష్క్రమింతురు.)

—:0:—

రోగులకును, రోగము లేనివారికిని, సూదితో మందుల
ను శరీరము లోపలికి నెక్కించి కలరా దేవతపరివారముల
ను ధ్వంసము జేసి, అనారోగ్య పురము నుండికలరాదే
వతను పారదోలితిని.

ఆ॥దే—స్ఫోటకాంతకా! నీ వెట్లు జయించితివి?

స్ఫోటకాంతకుడు. తల్లీ! కలరాదేవత పరివారము వంటిదే మ
సూచి దేవతకును గలదు. మసూచి పరివారమగు సూ
క్ష్మజీవులు మనుష్యులకు గాలిద్వారా నంటి— శరీరము
లో ప్రవేశించి పొక్కులుగామారి బాధించును. దీనినే
పెద్దమ్మవారని సిల చెముమాముక గలదు. ఈఅమ్మవారు
అంటువ్యాధిగనుక వ్యాధిగలిగిన వారికి యితరులనుచే
ర కుండా జేసితిని. టీకాలు వేసికొన్న యెడల మసూచి
రాదు. ఒకవేళ గలిగినను అంధత్వము, వికృతరూప
ములు గలుగనేరవు ఇండ్లు మొదలగునవి శుభ్రముజే
యించి, యింతటి నుండి అనారోగ్యపురవాసులెల్లరును
ప్రతి ఐదేండ్లకుగాని, ఏడేండ్లకుగాని- టీకాలువేసికొను
నట్లుల నొప్పించి, మసూచినిఁబారదోలితిని.

ఆ॥దే— క్షయాంతకా! నీవిజయమును దెలుపవా!

క్షయాంతకుడు—దేవీ! క్షయ పరివారముగూడ మసూచి, వి
సూచి పరివారమువంటిది. మిక్కిలి చిన్నవైన సూక్ష్మజీ
వులంటుటచేత నీవ్యాధి కలుగుచున్నది. క్షయరోగ పీ
డితులుమిసిన యెంగిలి యెండిపోయి— అందుండు కీటక

ములు గాలిలో కలసి జనులకు దగులుచున్నవి. మరియు ఈగలు క్షయరోగియొక్క యెంగిలిపై వ్రాలి జనుల యాహార పదార్థములపై వ్రాలుచుండుటచే సంభవించుచున్నది. ఈవ్యాధి సాధారణముగ శ్వాసకోశము లంటుకొనును. మంచి యారోగ్యవంతులకీవ్యాధి తాకదు. కాబట్టి, అనారోగ్యపువాసులకెల్లను ఆరోగ్యమార్గములవలంబింపజేసి, యారోగ్యముగనుంచి, తగుచికిత్సలను జేసి క్షయాంగనను బారదోలితిని.

అ॥దే— మూషికరాజా! బొబ్బజాడ్యమును నీవెట్లోడించితివి?

మూషికరాజు— దేవి! బొబ్బజాడ్యదేవతకు విణ్ణాల్లులనే గొప్ప పరివారముగలదు. ఈవిణ్ణాల్లులు బేసిలసు పెస్టిసు [Bacillus pestis] అనేసూక్ష్మజీవులు. ఇవియెలుకలపై నివసించెడి యీగలయందుండును. ఎలుకలు చావగా ఈగలు ఆకలిగానుండుటవలన దగ్గరనుండు మనుష్యులను కొరికి రోగమును ప్రబలజేయును. ఈ యీగలు రెండు మూడడుగులకంటె యెగురనేరవు ఈ రోగమతిశీఘ్రముగ జంపును. ఇట్టివ్యాధి ముఖ్యముగా ఎలుకలవలన వృద్ధిగాంచినందున అనారోగ్యపురమంతా యివిలేకుండా ఎలుకబోనులతో శుభ్రపరచజేయించితిని. గ్రామములోనున్న జనులకు ప్లేగుటీకాలువేసి-ఎలుకలు నివసించలేని యిండ్లను తిరిగిదూరముగ కట్టింపించితిని. రోగులకు గ్రామమునెలుపల చిన్న పాకలనుగట్టించి వాటిలో నివాసమేర్పరచి, తగుచికిత్స

లను జేసి బొబ్బజాడ్యాంగనను బారద్రోలితిని.

ఆ॥దే_ జ్వరాంకుశా! నీకెట్లుజయించితివి?

జ్వరాంకుశుఁడు— తల్లీ! జ్వరదేవత పరివారము సూక్ష్మజీవుల ను ఒక తేగ ఎనాఫిలిసు [*Anopholes*]· దోమలు రోగియొక్క రక్తమును పీల్చి- అందుండు సూక్ష్మజీవులను గ్రహించి·రోగములేనివారిపై వ్రాలి, వారి రక్తమును పీల్చునపుడు సూక్ష్మజీవులను వ్యాపింపజేయుచున్నవి. అందుచే చలి,తలనొప్పి,శరీరమంతయు పోట్లు కలిగి జ్వరమువచ్చును. ప్రతిదినముగాని- రోజు విడిచి రోజుగాని- రెండుమూడుదినములకు మధ్యనొక దినము జ్వరము విడుచుచుండుట-ఇట్లు చాల కాలము వరకు జ్వరమువచ్చి చెరుపుజేయును. ముఖ్యముగా దోమలవలన వ్యాధి వ్యాప్తిజెందుచున్నది. దోమలు లేకుండుటకుగాను గోతులు మొదలగువాటియందు నీరు చేరకుండా గప్పించితిని. చెఱువులలోని దోమపిల్లలను నాశనము జేయుటకొకవిధమైన చేపలను వదలితిని. ప్రజలలో దోమతెరలను ఉపయోగపరుచునటుల జేసితిని. పసుపురంగు, తెలుపురంగు గల బట్టలను కట్టింపించితిని. జ్వరము వచ్చువారలలో క్వయినా మందు ధారాళముగ నుపయోగించి మరియు, నాసహోదరుండగు కలరాంతకుఁడు జేసినట్లే కొన్ని యేర్పాటులు ప్రజలలోజేయించి- విషజ్వరములను గూడ జయించి-జ్వరాంగనను పారద్రోలితిని.

ఆ॥ దే— మీామీావిజయములు గొనియాడదగినవి. ముఖ్యము
గా అంటురోగములు చేరకుండా శుభ్రతగా నుండున
టుల ఉపన్యసింపుచు సుఖింతురుగాక- నేటికిసభ చా
లింతము. [అందరునిష్క్రమింతురు.]

సంపూర్ణము.

తృతీయ రంగము.

{అనారోగ్యపురప్రాంతమున మృత్యుదేవత తన
గుహాగారమునందలి సింహాసనముపై గూర్చొని}

మృత్యు— నేడు నాపరివారమిటకు రాకుండుటకు కారణమేమో తోచకున్నది!

గీ॥ జగము లెందరినో నోట • గూరుకొంటి
కాని యౌవనులన్న నా • కధికప్రీతి
కాలమందున చావ-క • కాలమునను
జంపయత్నించుచుంటి నా • చాతురమున

సేవకుడు— [ప్రవేశించి]— తల్లీ! జోహారు.

మృత్యు— సేవకా! ఏమిసమాచారము.

సేవకుడు— తల్లీ! ఆరోగ్యవర్మయట- తెల్లని సుభ్రమైన బట్టలుగట్టుకొని- అమ్మా! చెప్పుటకుభయము జనించుచున్నది. [గడగడవణకుచు వెనుకకు తిరిగి తిరిగి జూచుచు] ఇంక మఱికొందరు...

మృత్యు— ఏమిజరిగినది?

రోగదేవతలు- (ప్రవేశించి)—తల్లీ! శరణు శరణు.

మృత్యు— రోగబృందములారా! మీరేల భయపడుచుంటిరి? ఇంతటి యధైర్యమేల?

రోగబృందము—అబ్బా! అబ్బా! యిచ్చట నిలువలేము- ఆరోగ్యబృందములు వెన్నంటినవి. మనమిక పోవుదము.

(నేపథ్యమున-)

ఉ॥ కంతము బూని మా[illegible] ♦ [illegible] శ్రీ[illegible]! [illegible]
చింతయు [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
వింత [illegible] ♦ [illegible]

[illegible]గబ్బంప— [illegible]—[illegible]—[illegible]—([illegible] పడిపోవు
చున్నారు.)

1 పరిచారి— ఉ॥ కంతము బూ[illegible] [illegible]
నేడిం[illegible] [illegible] [illegible] [illegible]
ప్రవేశింతురు.

2 పరిచారి— ఓహో! [illegible]గబ్బంపు[illegible] [illegible]
తినుచు [illegible] [illegible] బాణముల [illegible] [illegible]గాక.—
నిలునిలుము.

నిష్క్రమింతురు.

చతుర్థరంగము.

[ఆరోగ్యవర్మ ప్రవేశించి]

ఆ॥వ॥— (పాట 6) నేటికిగదా! నాకోరిక ఫలించి. ఆరోగ్యవర్మ యని నా పేరు సార్థకమగుటకు గన్పించవలసి వచ్చినది. ఈ దేశమంతయును ఆరోగ్యముగా నుంచవలసినదని- ఆరోగ్యదేవిగారికి సంస్థగ బోయి నెలకొలిపితిని. నానుదోషముగానిప్పుడు శ్రీమహాంగ్ల ప్రభుత్వమువారు కూడ. ఆరోగ్య శాఖనేర్పరచి అందులకు తగు నుద్యోగుల నియమించి ఆరోగ్యమార్గమును బోధించిరి- ఈ సంగతి మా యారోగ్య మాత కెరింగించి సంతసము జనింపజేసెదను. (పోవుచుండును.)

రామనాథుడు— (పరుగున ప్రవేశించి) అయ్యా! ఏమండో! కాస్త నా మాటవిని యిటుపయనేస్తారా!

ఆ॥వ— (తిరిగివచ్చి) అయ్యా! ఏలపిలచితిరి?

రామ॥— ఆరోగ్యమాత్రము మరచిపోయాను-మరల మిమ్మడిగి తెలుసుకోవాలని వచ్చాను:- చెప్తారా!

ఆ॥వ— మరచిపోయినవా- వినుము.

ఉ॥ వాసనజేయు మాటలంచుచు ♦ నాకు ప్రచారముగల్గి, తేమ, దు
ర్వాసన, చెత్త, పెంట, పశు ♦ నాతలు లేకను జూచి, వేడిమిం
జేసిన నీరు త్రాగి, మితిం ♦ జేరి పరుండియు, రక్తప్రహారమున్
మేసి, శరీరబాధకము ♦ మేలని జేసిన సౌఖ్యమబ్బునన్॥

సూక్ష్మమైనఆరోగ్యవిధులనాచరింపలేక య
నేకులు రోగముల పాల్బడుచున్నారు. వారందరికిని నీ
యారోగ్యసూత్రము బ్రహ్మాస్త్రసాధనము వంటిది.

రామా—ఆరోగ్యముగా నుంటే జబ్బులు రావన్నారుకదా, మే
కలు, గొఱ్ఱెలు, బలి యివ్వకుంటే మరిడమ్మకు కోపము
వచ్చునేమో? ఈముసలివాని ప్రాణములైనా కొద్దిరో
జులుండేటట్లు చెప్పండిబాబు! ఏమందురా?

గీ॥ భార్య, బిడ్డలు, ననుజులు ♦ బాసినారు
చెల్లెలునుజచ్చెఁ, సంతతి ♦ చెల్లె, నొక్క
ముసలివాడను మావంశ ♦ మునకు నిలచి
నాఁడ, గొన్నాళ్లపాటైన ♦ నవనిఁజూతు.

శివ—ఓయి వెఱ్ఱివాడా! నీకేమియు భయములేదు. నీవారోగ్య
ముగా నుంటివేని యకాల మృత్యువును పారదోల గల
వు. కోకలు, మేకలుకొరకు ధనము వెచ్చింపక సుకరము
గ బ్రదుకుము.

గీ॥ కోళ్లు, మేకలు, దున్నలు, ♦ గొఱ్ఱెపోతు
లుసురని యేడ్వఁ గొంతులు ♦ గోసి, జీవ
హింసదోషమునఁబడి, ధ ♦ నాశవీడి,
వెచ్చమును జేసి, జచ్చుట ♦ వెఱ్ఱిగాదె॥

మరిడిపండుగలక్రిందను, మంగళహారములక్రిందను
వెచ్చించు ధనమునందు పదియవవంతు వెచ్చించి- ఆ
రోగ్య పర్వములు జేసిన సుఖింపగలవు. పొమ్ము—
ఇంక నేబోవలెను.

తా॥సు॥— అయ్యా! అప్పటప్పటా వచ్చి మాకుబ్రదుకుతెరవు జూపుతారుకదూ!

ఆ॥వ॥—సరే, ఆంగ్లమహనీయులగు— లెఫ్టినెంటుకర్నల్ మె-జె-హెచ్.రసల్-ఐ-యమ్ ఢొరవారు ఈ ఆరోగ్య భాగ్యము గూర్చి చాలశ్రద్ధను దీసికొనియున్నారు. కొలదికాలములోనే మీరెల్లరారోగ్య సుఖముననుభవించునటుల జేయుదురు.

రామా— అలాగైతే మేము చాలయదృష్టవంతులము. ఎప్పుడును చావురాకుండ చేయండిబాబు!

ఆ॥వ— అంటువ్యాధులు సంపాదించి యకాల మృత్యువు వాతబడకుండ యూరనును, ప్రభుత్వమువారును గాపాడగలరు. చాల వేళయైనది. నేనికబోయెదను.

రా॥మా— చిత్తము-నేను గూడ పోయి ఆరోగ్యముగా నుండ ప్రయత్నింతును.

నిష్క్రమింతురు.

పంచమరంగము.

[ఆరోగ్యదేవత విచారముతో సింహాసనముపై కూర్చొని]

ఆ॥దే— నాప్రధానులు నేటివరకును చేరలేదు. జయలక్ష్మి వరించెనో; లేదో!......వరించకుండునా...(తలయూచి)

ప్రధానులు + ఆరోగ్యవర్మ—(జయపతాకములతో ప్రవేసించి—జే! "ఆరోగ్య మాతకు జే! ఆరోగ్యదేవికి జే!" యని ధ్వనింపుచు వారివారి యాస్థానముల నిలచియుండెద రు.)

1 ప్రధాని— గీ॥ రోగబృందంబు ద్రుంచగా • వేగనరిగి
ఘోరసంగ్రామమునుజేసి • ధీరతముగ
ప్రబలమౌనీదుయశమును • ప్రబలజేసి
విజయమునుగాంచినారము • వీరమాత.

ఆ॥దే— ఆరోగ్యయోధులారా! మీకు శుభంబౌదవుగాక, కూర్చొనుడు. [అందరు నట్లుజేయుదురు.]

ఆ॥వ— (లేచి) తల్లీ! నేనీదేశమంతయును దిరిగి ఆరోగ్యమార్గమును నెలకొల్పితిని—
శరీరమునుజాగ్రతగా కాపాడుకొనుట.
శుభ్రమైనగాలిపీల్చుట.
నిర్మలమైననీరుద్రాగుట.
మంచియాహారమును భుజించుట.
ప్రతికార్యమందును మితముగామెలగుట.
సేవాపరిశ్రమజేయుట.

వస్త్రములు శుభ్రమైనవి ధరించుట-
ఇండ్లయందు నివసస్థలములలో విశాలముగాను కిటికీలుంచి
గాలిధారాళముగ వచ్చునటుల నిర్మించుట-
మొదలగు ముఖ్యవిశేషములెన్నియో బోధించి యుం
టిని-మరియు.

సీ॥ పొగచుట్ట,సిగరెట్టు పొడుము,కారాకిళ్లీ,
సారాయి,కల్లును చాలగ్రోలి
శారీరమందున జేరుయింగంబుల
సౌష్టవంబునుబాపి శ్రద్ధలేక
నొక్కయింగిమునకే నొప్పించితంకరల్
బొందుచుండి,శిశువు పోషణంబు
జేయలేకనుజెడి చింతమునింగిన
వారలకలతను దీరజేసి
గీ॥ రోగములుపోవ నారోగ్య రుచినిదెలిపి
బాగుపరిచితిదేశము పాడుబడక
నాడుపూనికగొనసాగె నమ్మ,యింక
నాంగ్లరాజులుగూడన న్మంటినారు

ఆ॥దే- నీప్రయత్నములు చాలవరకు ఫలించినవన్నమాటయే!
ఆ॥వ- చిత్తము.
ఆ॥దే- కలరాంతకా!కలరా నెట్లునిమూర్చితివి?
కలరాంతకుడు- తల్లీ! వినుము. కలరాదేవతకు ఒకవిధమైన
పరివారముగలదు. అవి మైక్రోబ్సు([illegible])

అతిని పెరుగగల సూక్ష్మజీవులు,— సూక్ష్మజీవులు కంటికి గనుపించనరాలేటి చిన్నపురుగులు. అవి యొకటి రెండు గాను, రెండు నాలుగుగాను, నాలుగెనిమిదిగాను రెట్టింపుగా పెరుగుచు-చాలవేగమున గోటానకోట్లు వృద్ధి జెందుచుండును. ఈపురుగులు మనుష్యులయాహారములో బ్రవేశించి- వాంతులు, విరేచనములు, కడుపునొప్పి, పిక్కలునొప్పి, మూత్రబంధు, కలుగచేసి చంపుచున్నవి.

ఆ॥దే కలరాదేవత పరివారమగు సూక్ష్మజీవులకును, సహాయము జేయునీగలకును యెట్లునాశనమును జేసియుంటివి?

కలరాంతకుడు— దేవీ! మొట్టమొదట వీధులు, ఇండ్లు, మరుగుదొడ్లు-ఊడ్పించి క్రిమిసంహారక ద్రావకము [***Disinfectant***] తో కడిగించితిని. చెత్తకుండలు కాల్పించితిని. చెరువులు, నూతులు, బావులు మొదలగు వాటియందు పోటాషు పెర్మాంగనేటు, బ్లీచింగుపౌడరు యనుమందులను కలిపి శుభ్రపరచితిని. ఆహారపదార్థములపై యీగలుసోకకుండ మూతలుబెట్టించుట, నీళ్లు మొదలగుపానీయములు సలసలమరిగించి యుపయోగించుట- వస్త్రములు సలసలకాగు నీటియందు నుడకబెట్టించుట- మొదలగు యేర్పాటులెన్నియో జేయించితిని. కలరారోగులయొక్క వాంతిభేదులను భాండమ్ములలోపట్టించి అంపపుపొట్టుతో గాల్పించితిని.

14562